ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 11.09.2024 సమయం 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. సెమీకాన్ ఇండియా 2024 సదస్సును ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు గ్రేటర్ నోయిడాలో ప్రారంభించారు.

2. ఇటీవల తెలంగాణలో కురిసిన భారీ వర్షాలు, వరదల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసేందుకు కేంద్ర బృందం IMCT ఈరోజు రాష్ట్రంలో పర్యటిస్తోంది.

3. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ శాఖల్లో మరో 35 వేల పైగా ఉద్యోగాలను ఈ ఏడాదిలోగా భర్తీ చేయనున్నట్లు ముఖ్యమంత్రి A రేవంత్ రెడ్డి వెల్లడించారు.

4. జమ్మూకాశ్మీర్ లోని భారత్-పాకిస్థాన్ సరిహద్దు వెంబడి ఈ తెల్లవారుజామున కాల్పుల విరమణ ఒప్పందాన్ని ఉల్లంఘిస్తూ.. పాకిస్థాన్ బలగాలు జరిపిన కాల్పులకు బీఎస్ఎఫ్ సిబ్బంది ధీటుగా సమాధానం చెప్పింది.

**SEMICON ROUND TABLE:** సెమీకాన్ ఇండియా 2024 సదస్సును ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈరోజు గ్రేటర్ నోయిడాలో ప్రారంభించారు. ఈ సదస్సు సెమీ కండక్టర్ల భవిష్యత్తును తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు అనే ఇతివృత్తంతో మూడు రోజుల పాటు జరుగుతుంది. సెమీ కండక్టర్ల ఉత్పత్తికి భారత్ భౌగోళిక కేంద్రంగా మలిచేందుకు అవసరమైన వ్యూహం విధానాల గురించి ప్రత్యేకంగా ఈ సదస్సులో చర్చిస్తారు . అంతర్జాతీయంగా సెమీ కండక్టర్ తయారీ సంస్థలకు చెందిన అగ్రనాయకత్వం ఈ కార్యక్రమంలో 200 మంది పైగా ఎగ్జిబిటర్లు 150 మంది వక్తలు పాల్గొంటున్నారు. అంతకుముందు ప్రధానమంత్రి న్యూఢిల్లీలోని తన నివాసంలో సెమీ కండక్టర్ ఎగ్జిక్యూటివ్ల రౌండ్ టేబుల్ సదస్సు నిర్వహించారు . వైవిధ్యంతో కూడుకున్న సెమీ కండక్టర్ సప్లై చేన్ లో విశ్వసనీయమైన భాగస్వామిగా ఆవిర్భవించే సామర్థ్యం భారత్ కు ఉందని ఆయన చెప్పారు . డిజిటల్ శకానికి సెమీ కండక్టర్ ప్రాతిపదిక అని సెమీ కండక్టర్ పరిశ్రమ కనీస అవసరాలు కూడా తీర్చేందుకు మౌలికమైన వ్యవస్థ అయ్యే రోజు ఎంతో దూరం లేదని ప్రధానమంత్రి అన్నారు. ప్రజాస్వామ్యం, సాంకేతిక పరిజ్ఞానం మానవాళి సంక్షేమం కోసం కలిసి పని చేయాలని ప్రధానమంత్రి చెప్పారు. భారత ప్రభుత్వం .. విధానాల విషయంలో ఒక స్థిరమైన పద్ధతిని అనుసరిస్తుందని ప్రతి అడుగులోనూ పరిశ్రమకు సహకారం అందిస్తుందని చెప్పారు. ప్రధానమంత్రితో సమావేశం అనంతరం సెమీ కండక్టర్ల సీఈఓలు మాట్లాడుతూ .. ప్రధానమంత్రి సెమీ కండక్టర్ల గురించి గల దార్శనికతను ప్రశంసించారని తెలిపారు.

NSD

**PM-GREEN HYDROGEN**: వాతావరణ మార్పులు, ఇంధనాల బదిలీ అనేవి భౌగోళికంగా ఆందోళనలు కలిగించేవని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. కార్బన్ రహిత, హరిత హైడ్రోజన్ ను ప్రోత్సహించడానికి అంతర్జాతీయ భాగస్వామ్యం కీలకమైనదని ప్రధానమంత్రి అన్నారు. హరిత హైడ్రోజన్ పై జరుగుతున్న అంతర్జాతీయ సదస్సును ఉద్దేశించి ప్రధానమంత్రి మోదీ వర్చువల్ గా ప్రసంగించారు. ఉత్పత్తి పెంపు, వ్యయాల తగ్గింపు మౌలిక వసతుల నిర్మాణాల ద్వారా అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. వాతావరణ మార్పు అనేది భవిష్యత్తుకు సంబంధించిన అంశం మాత్రమే కాదని.. దాని ప్రభావం ప్రస్తుతం కూడా

చూపిస్తుందని అన్నారు. భౌగోళిక విధానాలకు ఇంధన వినియోగ బదిలీ, సుస్థిరత్వం అనేది ప్రధానాంశాలని అన్నారు. స్వచ్ఛ, హరిత భూగోళానికి భారత్ కట్టుబడి ఉందన్నారు. పారిస్ ఒప్పందాన్ని జీ20 దేశాలన్నింటిలో భారత్ ముందుగా అమలు చేసి.. చూపించిందని చెప్పారు. నిర్దేశిత లక్ష్యం 2030కి 9 సంవత్సరాల ముందే భారత్ లక్ష్యాన్ని చేరుకుందని ప్రధానమంత్రి వెల్లడించారు.

**TELANGANA-CENTRAL TEAM**: తెలంగాణ రాష్ట్రంలో భారీ వర్షాలు వరదల వల్ల జరిగిన నష్టాన్ని అంచనా వేశెందుకు కేంద్ర బృందం ఈ రోజు రాాస్త్రంలో పర్యటిస్తోంది. ఆరుగురు సభ్యులతో కూడిన ఈ అంతర్ మంత్రిత్వ శాఖల బృందం , కేంద్ర హోమ్ శాఖ సంయుక్త కార్యదర్శి కల్నల్ కీర్తి ప్రతాప్ సింగ్ నేతృత్వంలో నష్టం అంచానలను వేస్తుంది. హైదరాబాద్ లో ఈ ఉదయం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శితో సమావేశం అయినా కేంద్ర బృందానికి వరద్ నష్టాలపై అధికారులు వివరాలను అందించారు. పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ను చూసిన కేంద్ర బృందం సచివాలయంలో ఏర్పాటు చేసిన ఛాయాచిత్ర ప్రదర్శనను సందర్శించీంది. కాగా ఈ బృందం రెండు జట్లుగా విడిపోయి భారీ వర్షాలు , వరదలతో అతలాకుతలం అయిన ఖమ్మం , సూర్యపేట్, మహబూబాబాద్ జిల్లాల్లో క్షేత్రస్థాయిలో నష్టాలను పరిశీలించనుంది. కేంద్ర బృందంలో వ్యవసాయం , రహదారులు, భవనాలు, గ్రామీణాభివృద్ధి, ఆర్థిక శాఖల ఉన్నతాధికారులతో పాటూ , జాతీయ రిమోట్ సెన్సింగ్ కేంద్ర శాస్త్రవేత్త కూడా ఉన్నారు. ఇటీవల వర్షాలకు రాష్ట్ర వ్యాప్తంగా 5 వేల కోట్ల రూపాయల మేర ప్రభుత్వ ఆస్తులకు నష్టం వాటిల్లటంతో పాటూ దాదాపు 30 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం తెల్సిందే.

NSD

**GODAVARI:** తెలంగాణలోని భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో భద్రాచలం వద్ద గోదావరి నది 50.6 అడుగులు దాటి ప్రవహిస్తోంది. నిన్న సాయంత్రమే అధికారులు రెండవ ప్రమాద హెచ్చరికలు జారీ చేశారు. దీంతో ఈ నది ద్వారా దిగువకు 11.82 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. గోదావరి నదికి తాళిపేరు, శబరి, ఇంద్రావతి నదుల ద్వారా ఇన్ ఫ్లో పెరుగుతుండటంతో.. గోదావరి నీటిమట్టం మరింత పెరిగే అవకాశం ఉందని కలెక్టర్ జితేశ్ వి పాటిల్ తెలిపారు. నది పరివాహక ప్రాంతంలో నివసించే గ్రామస్తులు.. సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లాలని సూచించారు. ప్రజలను పునరావాస కేంద్రాలకు తరలించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. కాగా, మరోపక్క తెలంగాణలోని వివిధ ప్రాంతాల నుంచి వినాయక నిమజ్జనం చేసేందుకు భక్తులు తరలిరావడంతో.. గోదావరి కరకట్టను పోలీస్ సీనియర్ అధికారి పరిశీలించారు. నది ప్రవహాన్ని తిలకించేందుకు ప్రజలెవరూ సమీపానికి రావద్దొంటూ అధికారులు హెచ్చరికలు జారీ చేశారు.NSD

**POLICE ACADEMY**:

రాష్ట్రంలోని వివిధ శాఖలు, రంగాల్లో మరో 35 వేల పైగా ఉద్యోగాలను ఈ ఏడాది ముగిసే లోగా భర్తీ చేసి, నియామక పత్రాలను అందించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు. హైదరాబాద్ లోని రాజ బహదూర్ వెంకట రాంరెడ్డి తెలంగాణ స్టేట్ పోలీస్ అకాడమీలో శిక్షణ పూర్తి చేసుకున్న సబ్ ఇన్స్పెక్టర్లు , రిజర్వుడ్ పోలీసు , ASIల పాసింగ్ అవుట్ పరేడ్ ను ముఖ్యమంత్రి ఈ ఉదయం సమీక్షించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న పోలీసు అధికారులనుద్దేశించి ముఖ్యమంత్రి మాట్లాడుతూ .. ప్రభుత్వం ఏర్పాటు చేసిన 90 రోజుల్లోనే 30 వేల మంది యువతకు నియామక పత్రాలను అందించినట్లు గుర్తు చేశారు. శిక్షణ పూర్తి చేసుకున్న పోలీసు అధికారులను చూస్తే రాష్ట్రంలో డ్రగ్స్ , గంజాయి, సైబర్ నేరాలను ఉక్కుపాదంతో అణగదొక్కగలరన్న విశ్వాసం కల్గుతోందని చెప్పారు. ప్రజలకు ఈ విశ్వాసం కలిగేలా ఉద్యోగాన్ని ఒక భావోద్వేగంగా తీసుకోవాలని ఉద్బోధించారు. రాష్ట్ర పునర్నిర్మాణం చేసి భవిష్యత్ తరాలకు బంగారు బాటలేసే బాధ్యత అందరిపై ఉందని చెప్పారు. చెరువులను ,

నాలాలను, ఆక్రమించుకుని నిర్మాణాలను చేపట్టిన వారు ఎంత పెద్ద వాళ్ళైనా, తామంత తామే వైదొలగాలనీ, అలా కానీ పక్షంలో ప్రభుత్వం వాటిని హైడ్రా కింద కూల్చివేస్తుందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. వరదలు రావటానికి చెరువులు , కాలువల ఆక్రమణే కారణం అన్న ముఖ్యమంత్రి, నగర ప్రజల త్రాగు నీటి సరఫరాను కలుషితం చేసి , పలు ప్రాంతాలను వరదలు ముంచెట్టటానికి కారణం అవుతున్న ఆక్రమణలను ఉపేక్షించేది లేదని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. సైనిక స్కూల్ తరహాలో పోలీసులకు 50 ఎకరాల్లో పోలీసు రెసిడెన్షియల్ స్కూల్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. ప్రజా సంక్షేమమమే తమ ప్రాధాన్యత అని చెప్పిన ముఖ్యమంత్రి.. అందుకు ఉదాహరణగా 18 వేల కోట్ల రూపాయిల మేర రైతుల పంట రుణాలను అతి తక్కువ సమయంలో మాఫీ చేసినట్లు వివరించారు. కాగా , దాదాపు 540 మంది SIలు, ASI లు ఈ రోజు శిక్షణ పూర్తి చేసుకుని వీధుల్లో చేరారు.

**MINISTERIAL CONFERENCE**: పౌర విమానయానంపై రెండవ ఆసియా పసిఫిక్ మంత్రుల స్థాయి సదస్సు ఈరోజు న్యూఢిల్లీలోని భారత మండపంలో ప్రారంభమవుతుంది . అంతర్జాతీయ పౌర విమానయాన సంస్థ, పౌర విమానయాన మంత్రిత్వ శాఖ సంయుక్తంగా ఈ రెండు రోజుల కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నాయి. ప్రపంచంలోనే అతివేగంగా పెరుగుతున్న పౌర విమానయాన మార్కెట్ అయిన భారత్ ప్రస్తుతం దేశీయ ప్రయాణాల విభాగంలో మూడవ అతిపెద్ద దేశంగా నిలిచింది. గత దశాబ్ద కాలంలో మన దేశంలో విమానాల సంఖ్య 400 నుంచి 800కు పైగా పెరిగింది. విమానాశ్రయాల సంఖ్య 74 నుంచి 157కి పెరిగింది.

**NSD**

**J&K-FIRING:** జమ్మూకాశ్మీర్ లోని భారత్-పాకిస్థాన్ సరిహద్దు వెంబడి ఈ తెల్లవారుజామున ఎలాంటి కవ్వింపు చర్యలు లేకుండా కాల్పుల విరమణ ఒప్పందాన్ని విరమిస్తూ పాకిస్థాన్ బలగాలు జరిపిన కాల్పుల్లో బీఎస్ఎఫ్ సిబ్బంది ఒకరికి గాయాలయ్యాయి. కాగా, దీనికి ప్రతిగా బీఎస్ఎఫ్ బలగాలు కూడా పాకిస్థాన్ బలగాలపై కాల్పులు జరిపాయి. అయితే ఎంతమంది పాకిస్థాన్ సైనికులు గాయపడ్డారనే విషయం

తెలియరాలేదు. ఈ వేకువజామున 2గంటల 30 నిమిషాలకు అక్కునూర్ సెక్టార్ లో సరిహద్దు వెంబడి ఈ ఘటన జరిగిందని, అందుగా ప్రతిగా బీఎస్ఎఫ్ బలగాలు గట్టిగా స్పందించాయని బీఎస్ఎఫ్ అధికార ప్రతినిధి తెలిపారు. కాగా, అంతర్జాతీయ నియంత్రణ రేఖ వెంబడి గట్టి నిఘా అప్రమత్తత ప్రకటించినట్లు అధికార ప్రతినిధులు తెలియజేశారు. 2021 ఫిబ్రవరి 25న భారత్-పాకిస్థాన్ దేశాలు కాల్పుల విరమణ ఒప్పందాన్ని పునరుద్ధరణ జరిపిన తర్వాత ఉల్లంఘున అనేది అప్పుడప్పుడు మాత్రమే జరుగుతుంది. NSD

**Crued oil**: అంతర్జాతీయ ముడి చమురు ధరలు గత మూడు సంవత్సరాల్లో నిన్న కనిష్టంగా నమోదయ్యాయి. బెరల్ ధర 70 డాలర్ల కంటే తక్కువకు పడిపోయింది. 2021 డిసెంబర్ నుంచి ఇంత కనిష్ట స్థాయిలో నమోదవడం ఇదే తొలిసారి. పెట్రోలియం ఎగుమతి దేశాలు - ఒపెక్ ప్లస్ 2024-25 భౌగోళిక ఇంధన డిమాండ్ ల అంచనాలను దృష్టిలో ఉంచుకుని ధరలు తగ్గించడంతో ఈ పరిణామం చోటుచేసుకుంది. NSD

Prime Minister Narendra Modi will inaugurate SEMICON India 2024 in Greater Noida today. The theme of the three day event is "Shaping the Semiconductor Future". The conference will showcase India's semiconductor strategy and policy which envisions making India a global hub for semiconductor. Our correspondent reports that the top leadership of global semiconductor giants will participate in the programme, with

more than 250 exhibitors and 150 speakers. Earlier, yesterday, the Prime Minister chaired the Semiconductor Executives Roundtable at his residence in New Delhi. He stressed that India has the capability to become a trusted partner in a diversified semiconductor supply chain. He said semiconductor is the basis of the Digital Age and the day is not far when the semiconductor industry will be the bedrock for even the basic necessities. Prime Minister emphasised that democracy and technology together can ensure the welfare of humanity. He assured the leaders that the Indian government will follow a predictable and stable policy regime and will continue to support the industry at every step. Top Semiconductor CEOs spoke to media after meeting the Prime Minister and praised him for his leadership. Kurt Sievers, CEO NXP Semiconductors said he is yet to meet a political leader with such a deep expertise in the semiconductor industry like Prime Minister Modi. Bob Pragada, CEO, Jacobs and Luc Van Den Hove, CEO IMEC also hailed the meeting.

**ANKIT** **DP-I**

**11.09.2024**

**PM-GREEN HYDROGEN**

Prime Minister Narendra Modi today underlined that climate change and energy transitions are global concerns, and international partnership is critical for promoting the impact of green hydrogen on decarbonization. Addressing the International Conference on Green Hydrogen virtually, the Prime Minister highlighted that scaling up production, minimizing costs, and building infrastructure can progress faster through cooperation. He also emphasised that there is a growing realisation that climate change is not just a matter of the future as its impact is being felt here and now. Mr. Modi said that energy transition and sustainability have become central to global policy discourse. Highlighting that India is committed to creating a cleaner and greener planet, Mr. Modi noted that the country is the first among G20 nations to fulfill its Paris commitments on green energy. He mentioned that these commitments were met nine years ahead of the 2030 target.

**[Byte-PM]**

Mr. Modi also outlined that India's non-fossil fuel capacity increased by nearly 300 percent over the last ten years, and the country’s solar energy capacity increased by over 3,000 per cent during the same period. He emphasized that India is not resting on these achievements. The Prime

Minister said that India remained focused on strengthening existing solutions. It is also looking at new and innovative areas. This is where green hydrogen comes into the picture. Green hydrogen is emerging as a promising addition to the world's energy landscape. He said that Green hydrogen can help in decarbonizing industries that are difficult to electrify. India has already launched the National Green Hydrogen Mission in 2023.

**[Byte-PM]**

Underscoring that the Government wants to make India a global hub for the production, utilization and export of green hydrogen, the Prime Minister said that the national Green Hydrogen Mission is giving an impetus to innovation, infrastructure, industry and investment. He noted that the country is investing in cutting-edge research and development. Partnerships between industry and academia are being formed and. Startups and entrepreneurs who are working in this domain are being encouraged.

**SHUKLA::DIVYA MP-I 11.09.2024**

**TELANGANA-CENTRAL TEAM**

In Telangana, an Inter-Ministerial Central Team (IMCT) will visit the state today to assess the damage caused by the recent floods and heavy

rain. The Ministry of Home Affairs constituted the IMCT with six officials. Joint secretary in Union Home Affairs and adviser at the National Disaster Management Authority (NDMA) Col Kirti Pratap Singh will lead the team. The other members of the team include joint secretary in Union Agriculture Ministry Shantinath Shivappa Kagi, deputy director, Finance Ministry, Mahesh Kumar, superintending engineer, union Roads and Highways SK Kushwaha, undersecretary, Union Rural Development Ministry T Nialkhanson and National Remote Sensing Centre (NRSC) scientist Sashivardhan Reddy. The team will visit flood-affected areas in Telangana and interact with those affected by the floods and with the administration. It may be recalled that about 30 people died and over five thousand crore worth public property got damaged due to floods and heavy rains.

**MS Lakshmi, Hyderabad, Mail/0633**

The second Asia Pacific Ministerial Conference on Civil Aviation will begin at Bharat Mandapam in New Delhi today. The International Civil Aviation Organization and the Ministry of Civil Aviation are co hosting the two day event. India is the fastest growing aviation market in the world and is currently the third largest in the domestic segment. In the last decade, the number of aircraft in India increased from 400 to more than 800 and airports grown exponentially from 74 to 157.

**ANKIT:: KAMINI DP-I**

**11.09.2024**

**J&K-FIRING**

In Jammu and Kashmir, a Border Security Force (BSF) personnel was

injured when Pakistani troops resorted to unprovoked firing on Indian posts in violation of a ceasefire agreement along the border in the wee hours today. Our Correspondent reports that the alert BSF troops also retaliated but the casualties on the Pakistani side were not known immediately. A BSF spokesperson said that at about 2:35 AM, an incident of unprovoked firing in the Akhnoor sector from across the border happened and which was befittingly responded by the BSF. One BSF personnel sustained injuries in the Pakistani firing. The spokesperson said the troops are on high alert and keeping a strict vigil all along the International Border and Line of Control. Worth mentioning, the ceasefire violation between India and Pakistan has been very rare ever since both the countries renewed the ceasefire agreement on February 25, 2021.

**N. Gulshan Raina /Jammu**

**/MAIL/1044 HRS**

International crude oil prices crashed to near three-year low yesterday, with the benchmark Brent crude futures sinking below 70 dollars a barrel for the first time since December 2021. The drop came shortly after the Organisation of Petroleum Exporting Countries and its allies (OPEC+) slashed its global oil demand forecast for 2024 and 2025.